# కురుగొండలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## స్వచ్ఛ రథం వాహనం ప్రారంభం

## సహకార సంఘం అధ్యక్షుడు డాక్టర్ దారా అంకయ్య

**స్వర్ణ సాగరం ఓజిలి, ఏప్రిల్ 01:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని కురుగొండ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, సహకార సంఘం అధ్యక్షుడు డాక్టర్ దారా అంకయ్య అన్నారు. మండల పరిధిలోని కురుగొండ గ్రామ పంచాయతీలో ఎస్ టి కాలనీ వద్ద లబ్దిదారులకు పెన్షన్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలు దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం పెంచిన పెన్షన్లతో అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వులు, ఆడబిడ్డలకు ఉచిత బస్సు



ప్రయాణం మరియు తల్లికి వందనం వంటి మరెన్నో పథకాలతో ప్రతి ఇంట్లో వెలుగుని నింపుతున్న కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని తెలిపారు. అనంతరం స్థానికులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలపై స్పందిస్తూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే స్వచ్ఛ రథం వాహనాన్ని సహకార సంఘం అధ్యక్షుడు, మన టిడిపి



అధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య తో కలిసి ప్రారంభించారు. గ్రామాల్లో చెత్త సేకరించి వారికి సరుకుల అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కావ్య, సుమ, మండల పార్టీ అధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య, మాజీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, రైతు విభాగం అధ్యక్షుడు కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, టిడిపి నాయకులు రాధాకృష్ణారెడ్డి, కిష్టయ్య, పద్మమ్మ, మణి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములు కండి

**పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 1**

మండల కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన ఆలయాల అభివృద్ధిలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని వైసిపి రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చేనెల 6 7 8 తేదీలలో వరదరాజుల స్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇందుకు భక్తులు గ్రామస్తులు తమకు తోచిన ఆర్థిక సాయం చేయవచ్చునన్నారు. మహా కుంభాభిషేకాన్ని పార్టీలు మతాలకు అతీతంగా విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం అస్తవ్యస్తంగా ఉన్న.. వరదరాజుల స్వామి, భీమేశ్వరాల



యాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దడానికి ప్రజలు తమ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున శెట్టి.



సుధీర్ రెడ్డి. ఆనగల్లు మునిరత్నం. రాజేందర్ రెడ్డి.వెంకటరామారెడ్డి. మాస్తామని. ఖాదరవల్లి .నాగరాజా .సుందర్ రాజ్. వాసు. బుజ్జి .రమణ.ధర్మ. తదితరులు పాల్గొన్నారు

# బి.వై.ఎఫ్ గూడూరు నియోజకవర్గం కన్వీనర్‌గా శ్రీరామ్ శివ ప్రసాద్

**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 1**



కోట మండలం కోటలో ఇటీవలా బహుజనుల ఐక్యత శ్రేయస్సు కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన బహుజన యూత్ ఫోర్స్ (బి.వై.ఎఫ్) గూడూరు నియోజకవర్గం కన్వీనర్ గా గుణపాడు గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ సేవా సమితి అధ్యక్షులు ఫౌండర్ అంబేద్కరిస్ట్ శ్రీరామ్ శివప్రసాద్ (శంకర్) నియమితులు అయ్యారు. ఈ నేపథ్యంలో బహుజన యూత్ ఫోర్స్ నాయకులు సభ్యులు శివప్రసాద్ స్నేహితులు బంధువులు శ్రీరామ్ శివప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అంబేద్కరిస్ట్ శ్రీరామ్ శివప్రసాద్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ గౌరవప్రదమైన పదవిని అప్పగించి,నాపై విశ్వాసం ఉంచిన పెద్దలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తనకి అప్పగించిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తిస్తూ, అంబేద్కర్ ఆశయాలు మరియు బహుజన యూత్ ఫోర్స్ నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సేవ చేయడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి తిరునాళ్లు

**మనుబోలు, స్వర్ణసాగరం :**



మండలంలో ఎల్ ఎన్ పురం లో గత రెండు రోజులుగా లక్ష్మీ నరసింహ స్వామి తిరునాళ్లు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు భారీ అన్నదానం చేశారు. రేపు స్వామివారి కళ్యాణం ధ్వజారోహణం నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. స్వామివారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. విచిత్రపాలతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ తిరుణాలలో కృష్ణమ నాయుడు, మహేశ్వర నాయుడు, మధు నాయుడు, మురళి నాయుడు, శ్రీహరి నాయుడు, రమేష్ నాయుడు మహిళలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.

# విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో గ్రామంలో వెలుగులు

## నూతన విద్యుత్ స్తంభాలను ప్రారంభించిన సర్పంచ్ మల్లికంటి సురేష్



**స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 01**

సిరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను మరియు కొత్త డిటర్ ను బుధవారం స్థానిక సర్పంచ్ మల్లికంటి సురేష్ ప్రారంభించారు. ఎన్నో ఏళ్ళగా గ్రామంలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నూతన విద్యుత్ స్తం భాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ల క్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎప్పటికప్పుడు ముందుంటామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పాడి పశువుల అభివృద్ధి లక్ష్యం

**మనుబోలు,స్వర్ణ సాగరం:**



పాడి పశువుల అభివృద్ధి లక్ష్యంగా పశువైద్య శాఖ పనిచేస్తుందని నెల్లూరు వెటర్నరీ పాలీ క్లినిక్ డిప్యూటీ డైరెక్టర్ సోమయ్య అన్నారు. మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామంలో బుధవారం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరంని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి స్థానిక టీడీపీ నాయకులు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మన్నెమాల భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. పశు వులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. 25 ఏళ్ల రూపాయలతో ఈ పశువైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. జేడీపీ లను లెక్కించుటలో పశు పోషణ ద్వారానే ఎక్కువ వస్తుందన్నారు. మేలు రకం జాతి పశువులను అభివృద్ధి చేయడకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఎక్కువగా ఆహారలోపం కనిపిస్తుందని ఆహారలోప నివారణకు మినరల్ మిక్చర్ ను వాడాలన్నారు. అనంతరం ఏడి గురవారెడ్డి మాట్లాడుతూ పాడి రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై గడ్డి విత్తనాలను అందజేస్తుందన్నారు. పచ్చి మేతను వేయుటకు రైతులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరికైనా అవసరం అయితే మినీ గోకులాలను మంజూరు చేయిస్తామన్నారు. పశుసంవర్ధక శాఖ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ మహమ్మద్ షరీఫ్ డాక్టర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన తమిళనాడు బోటు.

## అక్రమ చేపల వేట.... తమిళనాడు బోటు స్వాధీనం.

## హై స్పీడ్ బోటు ద్వారా పట్టివేత.

**ముత్తుకూరు, (స్వర్ణ సాగరం)**





తమిళనాడు రాష్ట్ర మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బంగాళాఖాతంలో చేపలు వేట సాగిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు హై స్పీడ్ బోటు ద్వారా దాడులు చేసి పట్టుకున్నారు. బుధవారం నిర్వహించిన దాడుల్లో పది బోట్లు పరారు కాగా ఒక బోటు ను స్వాధీనం చేసుకొని దీనిలో ఉన్న మత్స్యసంపదను బోటు తోపాటు జువ్వలదిన్నె హార్బ ర్ కు ప్రభుత్వ అధికారులు తీసుకెళ్లారు. సంబంధిత శాఖల అధికారులు రాత్రివేళ సముద్రంలో గస్తీ చేశారు. బోటులో ఉన్న మత్స్యకారులను రక్షణ శాఖ అదుపులోకి తీసుకుంది. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ శాంతి , మెరైన్ శాఖ ఎస్సై అంజిరెడ్డి, ఏడి చాంద్ బాషా తదితరులు ఉన్నారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# డోర్నకల్లో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

**స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 01**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు జానయ్య , మల్సూర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణంలోని పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక శివాలయంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్ బాబు, మాన్సిపల్ మాజీ చైర్మన్ వాంకుడోత్ వీరన్న ,పట్టణ కాంగ్రెస్ నాయకులు మాధ శ్రీనివాస్,8వ వార్డ్ కౌన్సిలర్ రాము, కమల్ ప్రవీణ్,నవీన్, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు

# మేర్లపాకలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ...

**ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 1**



ఏర్పేడు మండలం మేర్లపాక పంచాయతీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి ముఖ్యంగా పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఎన్టీఆర్ భరోసా వంటి పథకాలు వృద్ధులు, విధవలు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రతి అర్హుడికి ఈ సహాయం చేరేలా ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు.అలాగే గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఝాన్సీ, బూత్ ఇంచార్జ్ కేకే రమణతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొని పెన్షన్ పంపిణీని పారదర్శకంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వానికి మరియు పాల్గొన్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమందూరులో ఉపాధి హామీ పనులకు భూమి పూజ..



**ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 1**

ఏర్పేడు మండలం అమందూరు పంచా యతీలో ఉపాధి హామీ (కొత్త) పనులకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అ ధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు పాల్గొని పనుల కు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా నాగరాజు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ, కుటుంబాలకు ఆర్థిక భరోసా అందిస్తున్నదని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.అలాగే అమందూరు పంచాయతీలో చేపట్టిన ఈ పనులు త్వరగా పూర్తి చేసి గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కేకే రమణ, కేశినేని సుబ్రహ్మణ్యం, గుణా యాదవ్, రాచటి సుబ్రహ్మణ్యం, నవీన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# పేద ఇండ్లలో పండుగలా తెల్లవారుజామున పెన్షన్ల పంపిణీ

## పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి

**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 1**



కూటమి ప్రభుత్వ పాలనలో తెల్లవారి జామునే అర్హులకు పెన్షన్లు పంపిణీ చేయడం పేద ఇండ్లలో పండుగ వాతావరణం తలపిస్తుందని టీడీపీనేత పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం కోట మండలం గూడలి గ్రామంలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాల సిబ్బందితోపాటు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి పాల్గొని ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. గూడూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాశిం కుమార్ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు.ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఇప్పటికే కోట మండల పరిధిలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని,రానున్న ఎన్నికలలోపు గూడూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే అభివృద్ధికి మొదటి స్థానంలో నిలిచేలా ఎమ్మెల్యే సునీల్ కుమార్ అభివృద్ధి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## అమందూరు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ.

ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 1



ఏర్పేడు మండలం అమందూరు మరియు ఏర్పేడు గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు పెద్ద భరోసాగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా వృద్ధులు, విధవలు, దివ్యాంగులకు ఆర్థిక సహాయం అందుతూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు.అలాగే ప్రతి అర్హుడికి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలు సకాలంలో చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గాలి కృష్ణవేణి, గుణా యాదవ్, కేశినేని సుబ్రహ్మణ్యం, కేకే రమణ, రాచటి సుబ్రహ్మణ్యం, వై మనోహర్ నాయుడు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

## స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్ కు విరాళం

కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 1



కాణిపాకం లో నిర్వహిస్తున్న అన్నదానం ట్రస్ట్ కు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళం 1,00,116 రూపాయలు, దాత సుబ్రహ్మణ్యం రెడ్డి , వారి కుటుంబ సభ్యులు మైనగుండ్లపల్లి, తవణంపల్లి మండలం వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతర ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు

## పన్ను వసూళ్లు పెరుగుదల పురపాలక సంఘం అభివృద్ధి

### కమిషనర్ శ్రీధర్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 01



కనిగిరి పురపాలక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10,270 అసెస్మెంట్లు గాను రూ. 3.81 కోట్లు ఇంటిపన్నులు మరియు రూ. 16.5 లక్షలు నీటిపన్నులు వసూలు చేయడం జరిగిందని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ. 47 లక్షల మేర అధికంగా పన్నులు వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ వసూలు మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది సమిష్టి కృషితో వసూలు చేసారని తెలిపారు. పన్ను వసూళ్లు పెరుగుదల పురపాలక సంస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించి సహకరించినందుకు మరియు మునిసిపల్, సచివాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో ఇదే విధంగా సహకారం అందించాలని కోరారు.

## కాణిపాక స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు శ్రీనివాసరాజు

కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 1



గణనాధుని సేవలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు .కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ని దర్శించుకున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు మరియు తెలంగాణ సీఎంవో కార్యదర్శి శ్రీనివాస్ రాజు , ఐఏఎస్ స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయ అధికారులు చైర్మన్ వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , మరియు దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ తదితరులు ఉన్నారు.

## గణనాధుని సేవలో రాజస్థాన్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ముఖేష్ రాజ్ పురోహిత్

కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 1



స్వామివారిని దర్శించుకున్న రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న రాజస్థాన్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ముఖేష్ రాజ్ పురోహిత్ , కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు,

## "పట్టా భూమి" నాది "శివాయి ఆక్రమణ" "అవాస్తవం"

### ఎమ్మెల్యే సోమిరెడ్డికి తనపై సర్పంచ్ చాడీలు

### పాత్రికేయ సమావేశంలో రైతు దద్దోలు అశోక్

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 1

తన భూమి అక్షరాల పట్టా భూమి అని తమ కుటుంబీకుల ద్వారా సంక్రమించిందేనని ఇందులో శివాయి భూమి 036 సెంట్లు ఉందన్న తనపై వచ్చిన అవాస్తవ ఆరోపణలను స్థానిక రైతు దద్దోలు అశోక్ ఖండించారు బుధవారం మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామంలో బుధవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా స్థానిక సర్పంచ్ తనపై ఎమ్మెల్యే సోమిరెడ్డికి అవాస్తవాలు చాడీలుచెప్పి తప్పుదారి పట్టించినట్లు వివరించారు. గ్రామ సర్పంచ్ పాలనపై పలు ఆరోపణలు చేశారు తనకు ఈ గ్రామంలో సర్వేనెంబర్ 531/A 531/ B 531 / C532 C543 లో LP No1293, 1299లో 1. 98 సెంట్లుఅక్షరాల ఒక ఎకరా 98 సెంట్లు రీ సర్వే ద్వారా నిర్ధారణ అయినట్లు సంబంధిత సర్వే రిపోర్ట్ కాపీ చూపించారు.



తన పొలంలో శివాయి భూమి ఉంటే తిరిగి సర్వే చేసి ఆరోపించిన 036 సెంట్లు ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తాను తమ కుటుంబం మొదటి నుంచి టిడిపికి విధేయులమని తెలిపారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపి వాస్తవాలు తెలుసుకునేందుకుజిల్లా సర్వే టీం ద్వారా నిర్ధారణ చేయించాలన్నారు పనిలో పనిగా సర్పంచ్ గ్రామాభివృద్ధికి తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీని ఏకగ్రీవం చేయుటలో అందరం సహకరించామని ప్రభుత్వం ద్వారా వచ్చిన రివార్డ్ సొమ్ము రూ 36 లక్షలు ఏ విధంగా గ్రామపంచాయతీ అభివృద్ధికి ఖర్చు పెట్టారోఇప్పటికీ లెక్కలు చెప్పలేదని వీటిపై కూడా ఎమ్మెల్యే దృష్టి పెట్టాలని కోరారు.సర్పంచ్ ఏకపక్ష ధోరణిలోపలుఅవకతవకలకు పాల్పడినట్లు గిరిజనులకు చెందిన దొరువుఆక్రమణకు గురైందన్నారు.మరికొన్ని ఆరోపణలుస్పష్టం చేశారు గ్రామంలో చోటు చేసుకున్న అన్నిశివాయి భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ జరపాలని ఎమ్మెల్యేతో పాటు సంబంధిత రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు

## బొబ్బేపల్లి జన్మదినం పురస్కరించుకొని రక్తదానం.

### 75 యూనిట్ల రక్తం ఇచ్చిన సురేష్ నాయుడు

వెంకటాచలం స్వర్ణ సాగరం ఏప్రిల్1

సర్వేపల్లినియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు జన్మదినం సందర్భంగా బుధవారం ముత్తుకూరు షాదీ మందిర్ నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.

ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు ఆధ్వర్యంలో బొబ్బేపల్లి సురేష్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా 75 యూనిట్లు రక్తాన్ని రక్తదాతలుగా ముందుకు వచ్చి ఏలికం గిరీష్ అండ్ టీం ఇవ్వడం జరిగింది. జనసేన పార్టీ ఇచ్చినటువంటి జన్మదినో త్సవం జనసేన పార్టీ ఇచ్చినటువంటి కుటుంబం నిస్వార్థంగా పార్టీ కోసం అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు గ్రామస్థాయిలో అనేక



సమస్యలను ప్రభుత్వాలకి తెలియజేసే విధంగా గళం వినిపించడం తోపాటు జనసైనికులకు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా నేనున్నా అనేటువంటి ఆలోచనతో ఇది నా కుటుంబం ఇది నా సైన్యం అనేటువంటి ఆలోచనతో పవన్ కళ్యాణ్ పెట్టినటువంటి జనసేన పార్టీలోకి వచ్చి సర్వేపల్లి నియోజకవర్గం లో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం లక్ష్యంగా ముందుకు వెళుతూ అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ నేడు జనసేన కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు గజమాలతో సత్కరించడం అన్నదాన కార్యక్రమం చేయడం నిజంగా సంతోషమన్నారు ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో జనసేన పార్టీని మరింత బలపరుస్తామని తెలిపారు ఈ రక్తదాన శిబిరంలో పా ల్గొన్నటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం బోలా అశోక్ దగ్గోలు సుమన్ కావలి మస్తాన్ మనుబోలు మండల ప్రధాన కార్యదర్శులు శివరాత్రి సందీప్, కసుమూరు సురేష్, వెంకటాచలం మండల కార్యదర్శి సందూరి శ్రీహరి సందూరి సాయి శ్వేత పొట్లూరు సుబ్రహ్మణ్యం పొదలకూరు మండల నాయకులు నారదాసు రవి, స్థానిక చిన్న, తదితరులు పాల్గొన్నారు....

## కొత్త లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 01

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని మార్కాపురం జిల్లా రైతు సంఘం నాయకులు పిల్లి తిప్పారెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యావర్గ సభ్యులు పీసీ కేశరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా బుధవారం సాయంత్రం కనిగిరి పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు నిరసన ర్యాలీ చేపట్టారు, ప్రధాన సెంటర్లు వద్ద నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు నష్టం కలుగుతుందని, హక్కులను కోల్పోతారని,




శ్రమ పెరుగుతుందని అన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న పాత లేబర్ కోట్స్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కనీస వేతనం రూ 25000 అమలు చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కేంద్రం కార్మికులకు నష్టం కలిగించేలా కోడ్స్ ను అమలు చేసేందుకు రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు సహకారం అందించడం దుర్మార్గమన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అవిశ్రాంతంగా పోరాటం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కనిగిరి మండల కన్వీనర్ పి నరేంద్ర నాయకులు చెన్నకేశవులు, బ్రహ్మయ్య, అడివయ్య ,మార్క్, కొండమ్మ, మాదవి, చెన్నమ్మ, అచ్చమ్మ,సీత,ప్రసాద్, ఆది లక్ష్మి, రత్తమ్మ, ధర్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కనిగిరిలో స్వచ్ఛ సర్వేక్షన్ 2026 భాగంగా హోమ్ కంపోస్టింగ్ పై శిక్షణ కార్యక్రమం




కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 01

స్వచ్ఛ సర్వేక్షన్ 2026, స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఈరోజు కనిగిరి పురపాలక సంఘం కార్యాలయం నందు మునిసిపల్ కమిషనర్ పి. శ్రీధర్ గారి ఆదేశాల మేరకు మెప్మా ఆర్పిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే తడి చెత్త లో భాగంగా కూరగాయల తొక్కలు, మిగిలిన ఆహారం వంటి సేంద్రీయ వ్యర్థాలతో సహజ ఎరువు తయారు చేసే విధానాన్ని వివరించారు. హోమ్ కంపోస్టింగ్ ద్వారా చెత్త పరిమాణం తగ్గడంతో పాటు మొక్కలకు అవసరమైన సేంద్రియ ఎరువును తయారు చేసుకొని పోషకాలు అందుతాయని తెలిపారు. 20 లీటర్ల బకెట్లో రంధ్రాలు చేసి, సేంద్రీయ వ్యర్థాలను పొరలుగా వేసి ప్రతి 2-3 రోజులకు కలుపుతూ 60 రోజులలో నాణ్యమైన కంపోస్ట్ తయారు చేసుకోవచ్చని శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ ప్రయోగాత్మకంగా వివరించారు.ఎన్ఐఆర్డీ సర్టిఫైడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం మట్టి, నీటిలోకి చేరి ఆహార గొలుసు ద్వారా మానవ శరీరంలోకి



ప్రవేశించి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. కాబట్టి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అలాగే ఆరోగ్యకరమైన కుటుంబాల నిర్మాణంలో మహిళా సంఘాల పాత్ర కీలకమని తెలిపారు.మెప్మా ప్రతినిధి రమణమ్మ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో ఉన్న మహిళలు పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనలో ముఖ్యపాత్ర పోషిస్తామని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్వర్ణ వార్డు శానిటరీ సెక్రటరీలు, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ బాషా, మెప్మా సిఆర్పీలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు కచ్చితంగా పాటించాలి.

### నాయుడుపేట అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు..

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 01.

వాహన వినియోగదారులు రోడ్డు భద్రతా నిభందనలు తప్పకుండా పాటించాలని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు కోరారు. నాయుడుపేట పోలీస్ స్టేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ,తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయులు



ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు సూచనల మేరకు ఇటీవల రోడ్డు పై వెళ్తున్న వాహనాలను తనిఖీ చేసినప్పుడు ఎక్కువ శాతం ఆటో డ్రైవర్ల వద్ద లైసెన్స్, ఇన్సూరెన్స్ రికార్డులు లేకుండా తిరుగుతున్న వాహనదారులకు ఎటువంటి లైసెన్స్ ఇన్సూరెన్స్ లేకుండా తిరిగితే జరిమాన వెయ్యబడుతుంది అని ఇకపై నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపే వాహన దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జరిచేశారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# నాయుడుపేట మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో వి.దేవేందర్ రెడ్డి

స్వర్ణ సాజరం (నాయుడుపేట) ఏప్రిల్ 01.

నాయుడుపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా సూళ్లూరుపేట ఆర్డీవో వి దేవేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు.మార్చి 18వ తేదీ మున్సిపాలిటీల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట ఆర్డీవో దేవేందర్ రెడ్డి నాయుడుపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



మున్సిపాలిటీలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతోపాటు, సక్రమంగా తాగునీటి సరఫరా చేసేందుకు కృషి చేస్తామన్నారు. సూళ్లూరుపేట డివిజన్ పరిధిలో పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నట్లు తెలియజేశారు.అనంతరం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్, ఫజులుల్లా,మేనేజర్ ఉరుకుందమ్మ తదితరులు ప్రత్యేక అధికారి, ఆర్డీవో దేవేందర్ రెడ్డి కి శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సరైన భద్రత ప్రమాణాలు ఫిట్నెస్ లు లేని వోల్వా బస్సులు సీజ్

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 01 :

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట జాతీయ రహదారిపై సరైన అనుమతులు మరియు భద్రత ప్రమాణాల పాటించని వోల్వో బస్సులపై సూళ్లూరుపేట ఎంవిఐ అధికారులు కొరడా ఝుళిపించారు.సూళ్లూరుపేట ఎంవిఐ అధికారి మంగళవారం రాత్రి సుమారు 9 నుంచి 11 గంటల మధ్య సూళ్లూరుపేట టోల్ ప్లాజా వద్ద తనిఖీల చేశారు.వోల్వా బస్సుల్లో భద్రతా ప్రమాణాలు సరిగ్గా లేని నాలుగు వోల్వా బస్సులను సీజ్ చేసి సూళ్లూరుపేట ఆర్టీసీ డిపోకు తరలించారు. వివరాల్లోకి వెళితే శ్రీ సిటీ పారిశ్రామిక వాడ నుంచి బెంగళూరు హైదరాబాదు మరియు వైజాగ్ వాణిజ్య నగరాలకు మంగళవారం రాత్రి ప్రయాణికులతో బయలుదేరిన వోల్వ బస్సులను సూళ్లూరుపేట ఎంవిఐ అనిల్ కుమార్ మరియు గూడూరు ఆర్టీవో తిరుమల రావు సంయుక్తంగా సూళ్లూరుపేట టోల్ ప్లాజా వద్ద ఆకస్మిక తనిఖీలు చేశారు.డిప్యూటీ కమిషనర్ రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరక తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు.తనిఖీల్లో భాగంగా ప్రయాణికులకు సరైన సౌకర్యాలు మరియు భద్రత ప్రమాణాలు కల్పించని నాలుగు వోల్వ బస్సులను సీజ్ చేశారు.భద్రతా ప్రమాణాలు ఫిట్నెస్ లు పాటించకుండా ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడితే ఎంవిఐ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని బస్సు








డ్రైవర్లకు,యజమానులకు హెచ్చరించారు.సరైన ఫిట్నెస్ లేని భద్రతా ప్రమాణాలు పాటించని బస్సులలో ప్రయాణించరాదంటూ ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తూ,ప్రమాదాలు చో టు చేసుకుంటే భద్రతా ప్రమాణాలు లేని బస్సుల్లో ప్రయాణిస్తే తీవ్ర ఇబ్బందులకు గురువుతూ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ప్రయాణికుల సురక్షిత ప్రయాణం కొరకు బాధ్యత రహితంగా తనిఖీలు చేపడుతున్నామని సరైన సౌకర్యాలను ప్రయాణికులకు కల్పించే విధంగా ప్రైవేట్ ట్రావెల్స్ పై చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రయాణికులకు ప్రత్యామ్నాయంగా సౌకర్యాలు కల్పించకుండానే బస్సులను సీజ్ చేయడంతో ప్రయాణికులు రోడ్లపై అసౌకర్యానికి గురై అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ అర్ధరాత్రి వేళలో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతారని తెలిసిన అధికారులు ఇలా వ్యవహరించడం సమంజసం కాదని మహిళ ప్రయాణికులు విమర్శించారు.ప్రయాణికుల ఆరోపణలతో సూళ్లూరుపేట టోల్ ప్లాజా వద్ద తనిఖీలు చేస్తున్న ఎంవిఐ అధికారి అనిల్ కుమార్ ను వివరణ కోరెందుకు పాత్రికేయులు అక్కడికి చేరుకోగా ఎంవిఐ అధికారి అనిల్ కుమార్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## డక్కిలిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు సచివాలయ సిబ్బందికి క్రమశిక్షణ హెచ్చరిక

స్వర్ణసాగరం డక్కిలి (ఏప్రిల్. 01)



తిరుపతి జిల్లా డక్కిలి మండలంలోని నాగోలు, చాపలపల్లి గ్రామ సచివాలయాలు మరియు రైతు భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్సీ, శ్రీకాళహస్తి ఆర్డీఓ బాను ప్రకాష్ రెడ్డి కలిసి ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. సచివాలయాల్లో సిబ్బంది హాజరు, పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను కలెక్టర్ పరిశీలించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, సహకార భావంతో వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని తెలిపారు.మ్యూటేషన్, 22ఏ, రీ--సర్వే, రెవెన్యూ సేవలు, పీజీఆర్ఎస్, స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర, ఐవీఆర్ఎస్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పేర్కొన్నారు .తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించాలని, అలాకాకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రవీంద్రబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారుపాల్యం మండలం లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న పూతలపట్టు ఎమ్మెల్యే

బంగారుపాలెం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 1





చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీమోహన్ స్థానిక టిడిపి గౌరవ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ధరణి ప్రసాద్ లతో కలిసి పెరుమాళ్ళపల్లిలో గో పూజలో సెట్టేరిలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమం అనంతరం శేట్టేరి నుండి చిత్తూరుకు నూతన బస్సు సర్వీసు ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిల్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్,సెట్టేరి సుభాష్,మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోక ప్రకాష్ నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు,సింగల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు,మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి వెంకటాపురం మోహన్ నాయుడు,తుంబకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ రమేష్,గిరిబాబు,టిడిపి యువ నాయకుడు సోమేష్ బాబు,అధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారికిప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు విజ్ఞప్తి

ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్1

డిఈఓకు తమ సమస్యలపై లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.12,1(C). కింద చేర్చుకునే విద్యార్థులు . అర్హతలు దయ చేసి ఒకసారి పత్రికా ముఖంగా తెలియ జేయవలసిందిగా కోరారు. తండ్రి ఆదాయ ధ్రువీకరణ పత్రం తీసుకోవాలా లేక వద్దా. కిలోమీటర్లు ఎంత దూరం ఉండాలి పాఠశా లకు. వారికి తల్లికి వందనము వస్తుందా రాదా. 12,1(C)కింద చేరిన విద్యార్థి యొక్క వారి కుటుంబంలో ఇతర . విద్యార్థులకు తల్లికి వందనం వస్తుందా రాదా. మొన్న విడుదల చేసిన 121 విద్యార్థుల మొత్తము ఏ సంవత్సరాది ఎంతమందికి అన్న క్లారిటీ సరిగా లేదు. అలాగే చాలామంది విద్యార్థులకి అన్ ఎలిజిబుల్ అని వచ్చింది. సంవత్సరం అంతా విద్యార్థి బోధన చేస్తే చివర్లో ఈ విధంగా వస్తే ఏట్లా.. కొంతమంది చేరే విద్యార్థులు క్యాస్ట్ సర్టిఫికెట్ తేవట్లేదు ఇన్కమ్ సర్టిఫికెట్ తేవట్లేదు వీళ్ళని ఏమి చేయాలి. మాకు దయచేసి మీరు జిల్లా వ్యాప్తంగా క్లారిటీ ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. ఏడవ తేదీలోగా చేర్చుకోమని చెప్పారు చైల్డ్ ఇన్ఫో ఓపెన్ అవుతుందా వారిని ఏ బేస్ తోచేర్చుకోవాలన్న సందేహాన్ని వ్యక్తపరిచారుఈ విద్యా సంవత్సరం 12, 1 (C) క్రింద ప్రైవేట్ పాఠశాలల్లోఒకటో తరగతి చేరే విద్యార్థుల సంఖ్య 32 000ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య ఎక్కడ అని ప్రశ్నించారు

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

మానవాళి లో సామాజిక పింఛన్ల పంపిణీ

మాజీ మండల ప్రధాన కార్యదర్శి నల్లమాకల కమలాకర్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వంకాయల మధు యాదవ్

స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 01:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డుకే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి నల్లమాకుల కమలాకర్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వంకాయల మధు యాదవ్ అన్నారు. మండల పరిధిలోని మానవాళి గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లను బుధవారం టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను నెరవేరుస్తూ సంక్షేమం అభివృద్ధి వైపు చంద్రబాబు అడుగులు వేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో చంద్రబాబు పరిపాలన అద్భుతంగా ఉందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తుందని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే విశేష కృషి చేస్తుందని తెలిపారు.

## పదవీవిరమణ పొందిన అంగన్వాడీ కార్యకర్తలు సూర్యకుమారి,సునితమ్మ కు సన్మానం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 1



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని తగ్గువారిపల్లి 1 అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న సూర్యకుమారి,మదుపోలూరు అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న నవనీతమ్మ లు బుధవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా ఐసిడిఏస్ కార్యాలయంలో వారిని ఐసిడిఎస్ సిడిపిఓ వినతశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.తమతో ఇన్ని సంవత్సరాలు కలిసి పనిచేసిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సుపర్వైజర్లు సమీదా బేగం,కవిత, వాణి, సూర్యకుమారి,బాను,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా సామర్థ్యాల పెంపే లక్ష్యం

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ





ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాల పెంపే లక్ష్యంగా తరగతి గదిలో బోధన సాగించాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలకు అందజేసిన జాదు పితార కిట్లను ఉపయోగించి పూర్తిస్థాయిలో సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం బుధవారం మండలంలోని కల్లివెట్టు ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని వారి సామర్థ్యాలను పరిశీలించి అభినందించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు

## ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ



మండల కేంద్రంలోని కాటూరు గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి సత్యవేడు నియోజకవర్గ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి చేతుల మీదుగా 5022 మందికి నిరుపేదలకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ పేద ప్రజల కోసం ప్రతి నెల ఒకటో తేదీన ప్రజల పట్ల తమ నిబంధనలు చాటుతే పెన్షన్ ఆదర్శంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా మన ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు , పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మున్సిపల్ మరియు వక్ఫ్‌బోర్డు అధికారులు సంయుక్త సర్వే



స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 01

డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ కూడలి నుంచి సెయింట్ ఆగ్నెస్ పాఠశాల వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను బుధవారం మున్సిపల్ అధికారులతో కలిసి వక్ఫ్‌బోర్డు అధికారులు సంయుక్త సర్వే చేసి కొలతలు వేశారు. మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా రహదారికి మధ్య నుంచి రెండువైపులా రోడ్డును పెంచేలా కొలతలు వేసి మార్కింగ్ ఇచ్చారు. రోడ్డు కు ఒకవైపు మజీద్ కాంప్లెక్స్ ఉండడంతో వక్ఫ్ బోర్డు అధికారులు కొలతలు వేశారు. నివేదికను వక్ఫ్‌బోర్డు సీఈఓ కు పంపిస్తామని వారు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్,టిపిఓ ప్రవీణ్,మస్జిత్ కమిటీ అధ్యక్షుడు సలీం పాషా, నాయకులు మాధ శ్రీనివాస్, హరి కృష్ణ, మల్లం అనిల్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా,సర్వర్, గౌస్ పాషా, అఖిల్,వాజిత్,మస్జిద్ కమిటీ సభ్యులు ఉన్నారు

## టి.పి. గూడూరు బిట్-1 గ్రామపంచాయతీలో కొత్త పెన్షన్ల పంపిణీ



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 1

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, టి.పి. గూడూరు బిట్–1 గ్రామపంచాయతీ పరిధిలో స్పౌస్ గ్రౌండ్స్ కింద కొత్తగా మంజూరైన పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర , మన్నెం మధుసూదన్ , అలాగే స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తోందని తెలిపారు.

## బంగారుపాళ్యం మండలంలో నూతన ఐ సి డి ఎస్ కార్యాలయం ప్రారంభించిన సి డి పి ఓ వినతశ్రీ



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 1

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐసిడిఎస్ కార్యాలయన్ని సిడిపిఓ వినతశ్రీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా సిడిపిఓవినతశ్రీ మాట్లాడుతూ పాత భవనం నుండి కొత్త భవనంలోకి బుధవారం మార్చడం జరిగిందని ఇకనుండి కార్యక్రమాలు నూతన భవనం లో ప్రారంభిస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కవిత,సమీదా బేగం, వాణి,సరళ కుమారి,బాను,బాలు,అంగన్వాడీ సిబ్బంది,కార్యకర్తలు జానకి,రత్న,పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం నేడు

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 1.

పెళ్ళకూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో ప్రమీల రాణి బుధవారం తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జరిగిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా 2021-26 సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో ఆఖర సమావేశానికి హాజరవుతున్న సర్పంచ్ లు అందరిని ప్రత్యేకంగా సన్మానించి వీడ్కోలు పలకనున్నట్లు తెలిపారు.

## పెన్షన్ లు పంపిణీ చేసిన టిడిపి సీనియర్ నేత బల్లి ముత్యాలయ్య..

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 01.



నాయుడుపేట మండలంలోని పెరికలంపాటి కండ్రిగ గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు బల్లి ముత్యాలయ్య ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తారీకు ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలతో పెరికలంపాటి కండ్రిగ లో పెన్షన్ లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లు పంపిణీ చేసిన పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 01



నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లను పంపిణీ చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తారీకు ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలతో నాయుడుపేట పట్టణంలో పెన్షన్ లు పంపిణీ చేసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లు పంపిణీ చేసిన టిడిపి నేత కాపులూరు చక్రపాణి

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 01.



నాయుడుపేట మండలంలోని కాపులూరు గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తారీకు ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలతో కాపులూరు లో పెన్షన్ లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 01



మార్కాపురం జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయ సునీతను కనిగిరి ఎమ్మెల్యే ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.కనిగిరి నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను కలెక్టరు దృష్టికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి తీసుకువెళ్లారు.సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు.

# "పేదల సేవలో""మనప్రభుత్వం"

### టిడిపి మండల అధ్యక్షులు కొణతం

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 1

పేదల సేవలో కూటమి ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు కోణతం రఘు బాబు పేర్కొన్నారు. బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు అండగా కూటమి ప్రభుత్వం నిలబడి ప్రతీ నెల 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఇందులో భాగంగా తోటపల్లిగూడూరు మండలం నరుకూరు గ్రామంలో మన ప్రియతమ నాయకులు సర్వేపల్లి శాసనసభ్యులు . సోమిరెడ్డి. చంద్రమోహనరెడ్డి ఆదేశా



నుసారం నరుకూరు ఎంపీటీసీ మెంబెర్, మండల పార్టీ అధ్యక్షులు కొణతం. రఘుబాబు సచివాలయం సిబ్బంది తో కలసి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు యూనిట్ ఇంచార్జ్ ఆరికాటి. వెంకటేశ్వర్లు, బూత్ ఇంచార్జ్ ఆకుల. జయ



కుమార్,సచివాలయంసిబ్బందిహరి, చిట్టిబాబు, పెంచలయ్య, ప్రశాంతి, జనార్ధన్, జావెద్, జయ పద్మిని పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధికి కృషి

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 1.

బంగారం పేట పంచాయతీలో ఉన్న అన్ని ప్రాంతాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని స్థానిక సర్పంచ్ దేవారెడ్డి నాగేంద్రరెడ్డి వెల్లడించారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన చివరి సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో వార్డు సభ్యులను శాలువాలు పూలమాలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వార్డు మెంబర్లు స్థానికులు కలిసి సర్పంచ్ దేవారెడ్డిని పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నాగేంద్ర రెడ్డి మాట్లాడుతూ పదవీకాలం పూర్తి అయినప్పటికీ పంచాయతీ అభివృద్ధి కోసం తమ వంతు సాయం అందిస్తామన్నారు. గడచిన ఐదే



ళ్లలో పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాలలో పూర్తిస్థాయి



మౌలిక సదుపాయాలు కల్పించినట్లు వివరించారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి - సిఐటియు.



స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 01.

కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నాయుడుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా లేబర్ కోడ్స్‌ను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈలేబర్ కోడ్స్ కారణంగా కార్మికుల భద్రత, వేతన హక్కులు, ఉద్యోగ భరోసా తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన అన్నారు.సిఐటియు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు ఈ లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తున్నారని,ప్రభుత్వం వెంటనే ఈ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.సిఐటియు నాయుడుపేట మండల కార్యదర్శి శివ ముకుంద మాట్లాడుతూ కార్మికుల జీవన ప్రమాణాలను కాపాడుకోవడానికి ఈ పోరాటం మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.కార్మిక వర్గాల ఐక్యతతోనే ఈ అన్యాయమైన చట్టాలను ఎదుర్కొనగలమని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు,ఆటో యూనియన్ జిల్లా నాయకులు సతీష్, నాయకులు అబ్దుల్లా,దిలీప్,మున్సిపల్ యూనియన్ నాయకులు అనిల్, రాజేష్,అజయ్,వరమ్మ, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ఏర్పేడు---వెంకటగిరి హైవేపై గుంత.. అధికారుల నిర్లక్ష్యం ప్రాణాలు తీస్తుందా?



ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 1

ఏర్పేడు -- వెంకటగిరి హైవేపై పల్లంపేట కొత్త ఇల్లు సమీపంలో రోడ్డుపై ఏర్పడిన భారీ గుంత ప్రజల ప్రాణాలకు పెను ముప్పుగా మారింది. వాటర్ పైప్ లీక్ కారణంగా రహదారి పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ, ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా, సంబంధిత శాఖలు పట్టించుకోకపోవడం తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. "గతంలో కూడా ఇదే చోట గుంత ఏర్పడి ప్రమాదాలు జరిగినా, అధికారులు కేవలం చూసి మళ్లీ వదిలేశారు" అని గ్రామస్తులు మండిపడుతున్నారు.మంగళవారం జరిగిన మరో ప్రమాదం ఈ గుంత ఎంత ప్రమాదకరమో స్పష్టంగా చూపించింది. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోంది. "ప్రమాదాలు జరిగాకే చర్యలు తీసుకుంటారా? ప్రాణాలు పోతే బాధ్యత ఎవరిది?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.రోజూ వందలాది వాహనాలు రాకపోకలు చేసే ఈ హైవేపై ఇలాంటి ప్రమాదకర పరిస్థితి కొనసాగడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం. వెంటనే గుంతను పూడ్చి, పైప్ లీక్‌ను శాశ్వతంగా సరిచేసి రహదారిని పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు."ఇంకా ఆలస్యం చేస్తే పెద్ద ప్రమాదం తప్పదు" అంటూ అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు హెచ్చరిస్తున్నారు

## ఎన్టీఆర్ భరోసా సామజిక భద్రత పెన్షన్ లు పంపిణీ చేసిన టిడిపి నేత నక్కినబోయిననాగరాజు

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 01.



నాయుడుపేట మండలంలోని ఎన్ ఎస్ ఆర్ గిరిజన కాలనీలో బుధవారం తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు మరియు 2వార్డ మాజీ కౌన్సిలర్ నక్కిన బోయిన నాగరాజు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తారీకు ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నాయుడుపేట పట్టణ అధ్యక్షులు 786 రఫీ సూచనలతో ఎన్ ఎస్ ఆర్ కాలనీ లో పెన్షన్ లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో పాల్గొన్న దద్దాల

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 01



ప్రకాశం జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశం లో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు జిల్లా పార్టీ అధ్యక్షులు దర్శి మీరా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ లు, పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

## "పట్టు" కోల్పోతున్న "పాపిరెడ్డిపాలెం"

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 1

మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామానికి ప్రత్యేకత ఉంది. ఈ గ్రామం నుంచి వేమారెడ్డి వెంకురెడ్డి శాసనసభ్యునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ గ్రామంలో వ్యాపార రంగంలో సినిరంగంలో ప్రముఖ దేవాలయాల చైర్మన్లుగా ఆల్తూరుకుటుంబీకులుఅదేవిధంగా ఇటీవల జాతీయ పురస్కారం అందుకున్న శాంతాబయోటిక్స్ కోడూరుకుటుంబీకులు సోమిరెడ్డి బంధువర్గంద్వారా ఈ గ్రామం ఎంతో విశిష్టత చోటుచేసుకుంది.శాంతాబయోటిక్స్ ఆధ్వర్యంలో ఇటీవలశంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో ఉచితకంటి వైద్య శిబిరంనిర్వహించి సేవలు అందజేశారుఅయితే ప్రస్తుతం"ఉప్పత్తులతో" "ఊరు చెడా""కలహాలతో" "కొంప చెడా"అన్న సామెతగా గ్రామం తయారైంది. గతంలో వైకాపా లో చక్రం తిప్పిన సర్పంచ్ మారిన రాజకీయ పరిస్థితులలో తెలుగుదేశంలో చేరడం జరిగింది. సర్పంచిగా ఉండడంతో పార్టీ ఉనికి కోసం సోమిరెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఊహించని సంఘటనతో స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు కోలుకోలేని అసహనంలోకి వెళ్లారు ఈ కారణంగా తెలుగుదేశం పార్టీలో పొరపొచ్చలు బహిర్గతమైనాయి ప్రధానంగా గ్రామ స్మశానం రహదారి సమస్య జటిలంగా మారింది. గతంలో సామరస్య ధోరణిలో గ్రామ పరిస్థితికి అనుగుణంగా పెద్ద మనసుతో తమ పొలాల గుండా స్మశానానికి పోయేలా వీలు ఉండేది. ప్రస్తుత రాజకీయ అభిప్రాయ భేదాలతో పట్టాదారు రైతు అభ్యంతరం వ్యక్తం చేయడం జరిగింది. ఈ క్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా స్మశానం రహదారి విషయాన్ని ఆయన దృష్టికి తేవడం అధికారుల తీరును ఎమ్మెల్యే తప్పు పట్టడం తో పాటు మానవత్వం ఉండాలని స్మశానానికి దారి లేకుండా చేయడం పట్ల నేతల వైఖరిని సుతిమెత్తగా మందలించడం జరిగింది.ఈ స్మశాన అభివృద్ధికి శాంతా బయోటిక్స్ నిర్వాహకులు రూ 10 లక్షలు ఇవ్వడం జరిగింది. ఈ గ్రామానికి చెందిగౌరవ స్థానంలోవివిధ హోదాలలో ప్రముఖ బాధ్యత వహిస్తున్నసంపన్న కుటుంబాలుస్మశాన రహదారి విషయమైప్రత్యేక శ్రద్ధ పెట్టిఅందరినీ సమన్వయపరిచిసమస్యకు పరిష్కారం చూపగలరని స్థానికులు ఆశిస్తున్నారు